అధ్యాపకుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్‌రావు

నూతన అధ్యక్షుడు ప్రసాద్‌రావును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ చిరంజీవి, డాక్టర్ లక్ష్మయ్య తదితరులు

కాచిగూడ,సెప్టెంబర్ 21: ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ లెక్చరర్ వి.ప్రసాద్‌రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిరంజీవి, డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, బి.నర్సిరెడ్డి, జె.బాలయ్య, రాజారాణి, డి.నాగేందర్, ప్రవీణ్‌రాజ్, లక్ష్మి, బి.గీతారాణి, సింగం శ్రీనివాస్ తదితరులు ప్రసాద్‌రావును అభినందించారు.

సన్మానం

రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.జి. గోపాల్‌ను నల్లకుంటకు చెందిన పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. నాయకులు కె.రాజేశ్, ఆలూరి చక్రవర్తి, మూర్తి, డి.సుధాకర్‌శర్మ, పి.సీతారామయ్య, వి.శ్రీనివాస్, సీహెచ్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

– అంబర్‌పేట, సెప్టెంబర్ 21

సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

శేషసాయికి పురస్కారాన్ని అందిస్తున్న బండారు దత్తాత్రేయ

ముషీరాబాద్, సెప్టెంబర్ 21: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ వ్యవస్థాపకుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రోయ్యూరు శేషసాయికి ఎక్సలెన్స్ నేషనల్ పురస్కారాన్ని శనివారం అందచేశారు. ప్రవాస భారతీయ సాంస్కృతిక వారధిగా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఫిలామ్ తోఫ్రిక్ సొసైటీ 2024 ఎంపిక చేసింది. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు

కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

● కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్

అంబర్‌పేట/ చిక్కడపల్లి, సెప్టెంబర్21 : తెలంగాణ అస్తిత్వం, ఆత్మ గౌరవ కోసం తన జీవితకాలం పోరాడిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. పద్మశాలి ప్రజా సంఘం ముషీరాబాద్ ఆధ్వర్యంలో శనివారం మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని అశోక్‌నగర్‌లో బాపూజీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువజన నాయయకుడు ముఠా జయసింహ, నగర నాయకుడు ఎంఎన్ శ్రీనివాస్ రావు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడ రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గుర్రం శంకర్, జాన కెనడి, అభిషేక్ కెనడి, బాబ్జీ , గుండు జగదీశ్ బాబు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎయిర్‌టెల్ రాజు, పున్న సత్యనారాయణ, బల్లా ప్రశాంత్, అమర్ కుమార్, వంశీ, ప్రభాకర్, బోనం ఉర్మిల, బొట్టు శ్రీనివాస్ భిక్షపతి పాల్గొన్నారు.

బీసీల కోసం విశేషంగా కృషి..

బీసీల కోసం విశేషంగా కృషి చేసిన నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోదుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ గౌడ

నివాళులర్పిస్తున్న బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్

కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ ర్ధంతిని ట్యాంక్ బండ్ పై గల బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. బాల్‌రాజ్ గౌడ్, కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్‌లు బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలి..

అంబర్‌పేట : నాటి నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాడటమే కాకుండా ఏడవ నిజాం పైన బాంబు దాడి చేసి పోరాట ఉధృత స్వభావాన్ని వ్యక్తపరచిన తెలంగాణ ధీశాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం నాయకులు కోరారు. నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని శివం రోడ్డులోని న్యూఆజాం కాంప్లెక్స్‌లో గల సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్‌కుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్ మాట్లాడుతూ.. మూడు తరాలను ముద్దాడిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నో అవకాశాలు వచ్చినా పదవులను చేపట్టకుండా పోరాడిన ఏకైక వ్యక్తి బాపూజీ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 95 ఏండ్ల వయసులో దీక్షకు బూనిన వ్యక్తి అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇవ్వాలన్నారు. సంఘం ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, గంగిశెట్టి సత్తయ్య, సలహాదారుడు నక్క రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ పెద్దబొమ్మ మధుసూదన్, తీగల నరేందర్, బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు కడిగె శ్రీనివాస్, ఇడెం యాదగిరి, మహిళా నాయకురాలు భోగ నీరజ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబర్‌పేట పద్మశాలి సంఘం ప్రతినిధులు

సత్యనారాయణ యాదవ్‌కు నివాళి

సత్యనారాయణయాదవ్ పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ/గోల్నాక, సెప్టెంబర్ 21: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తి బద్దుల సత్యనారాయణయాదవ్ శనివారం మృతిచెందారు. ఆయన పర్థివ దేహానికి శనివారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే కా లేరు వెంకటేశ్, ఎగ్గ మల్లేశం, కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, పృదావెంకట్‌రెడ్డి, వై.అమృత, మాజీ కార్పొరేటర్ పద్మ డి.పి. రెడ్డి, దిడ్డి రాంబాబు, ఎడ్ల సుధాకర్‌రెడ్డి, నందకిశోర్‌యాదవ్, ఎక్కల నందు, ఎక్కాల కన్నా, సునీల్‌బిడ్లాన్, లడ్డూయాదవ్, బాబ్జి, పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు సందర్శించి ఆయనకు నివాళులర్పించారు. బద్దుల సత్యనారాయణ యాదవ్‌కు భార్య, నలుగురు కొడుకులు, కుమార్తె ఉన్నారు. వందలాది మంది బంధు మిత్రుల మధ్య సత్యనారాయణయాదవ్ పార్థివ దేహానికి అంబర్‌పేట హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

శ్రీవారి లడ్డూ కల్తీ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏకం సనాతన్ భారత్ దళ్ అధ్యక్షుడు ఎస్.కె. చతుర్వేది

రవీంద్రభారతి, సెప్టెంబర్ 21 : తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఏకం సనాతన్ భారత్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె. చతుర్వేది కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హిందూ ఆలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి విడదీసి స్వతంత్రంగా నిర్వహించే విధానం ఏర్పరచాలని, అప్పుడు మతపరమైన సంప్రదాయాలు గౌరవించబడుతాయన్నారు. ప్రసాదంలో ఏం కలుస్తుందోనన్న భయంతో భక్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీవారిపై భక్తి విశ్వాసాలు ఉన్నవారికే ఉద్యోగాలు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో దళ్ ప్రధాన కార్యదర్శి శివరాంప్రసాద్, జాయింట్ సెక్రటరి భగత్సింగ్, వినయ్‌శర్మ, సర్వదళిత రక్షణ మంచ్ అధ్యక్షుడు జయపాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్‌లో ఉస్మానియా దవాఖాన నిర్మించకుండా ఒత్తిడి తేవాలి

ఉస్మానియా దవాఖాన నిర్మించకుండా చూడాలని ఎమ్మెల్యే రాజాసింగ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ప్రతినిధులు

అబిడ్స్, సెప్టెంబర్ 21: గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా దవాఖానాను నిర్మించకుండా అధికారులు, ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని గోషామహల్ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఆవుల వినోద్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, వ్యాపారుల జేఏసీ చైర్మన్ బెజిని శ్రీనివాస్, ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కోరారు. ఆయనను కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉస్మానియా దవాఖానాను నిర్మిస్తే స్థానికంగా నివాసముండే వారికి ఇబ్బందులుంటాయని, ఇరుకైన రోడ్లతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న స్థానికులకు మరింత ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. అదే విధంగా మార్చురీ ఏర్పాటుతో దుర్వాసన వచ్చి ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదముంటుందన్నారు. ఈ విషయమై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహలను కలిసి వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. కోటి శైలేశ్ కురుమ, కోయల్కర్ దత్తు, మాణిక్ లత, , పవన్ కుమార్, జుక్కల్, నగేష్, న్యాయంతబాద్ నేహల్ పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి ఉద్యమ శక్తిగా ముందుకు సాగాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి

చిక్కడపల్లి,సెప్టెంబర్ 21 : ప్రపంచ శాంతి ఉద్యమ శక్తిగా ఈ తరం ముందుకు సాగాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్ర సుందరయ్య విజ్ఞాన కేంద్రలో ప్రపంచశాంతి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సదర్భంగా సంఘీభావ సంఘం జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ డి. సుధాకర్ మాటాడారు. సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్, రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యుడు జి.రఘుపాల్ పాల్గొననారు.

మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఘన సన్మానం

టీపీసీసీ అధ్యక్షుడుగా నియమితులై పదవీ బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌కుమార్‌గౌడ్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని సన్మానించారు. రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ రవీంద్రభారతిలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ.. మహేశ్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం కావడం ఖాయమన్నారు.

– అబిడ్స్, సెప్టెంబర్ 21

గుజరాత్ సభకు విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు

గుజరాత్‌లోని పిరన్హా గ్రామంలో జరుగుతున్న విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ విభాగం సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుంచి వవీహెచ్‌పీ ధర్మ ప్రసార్ విభాగ్ కార్యవర్గ సభ్యుడు ఎం.రమణముదిరాజ్, తెలంగాణ ధర్మ ప్రసార్ సంపర్క్ ప్రముఖ్ రాపర్తి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో వెంకటేశ్వర్‌రావు జాదవ్, బ్రహ్మానందగౌడ్, దరువు ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ,సెప్టెంబర్ 21

మతసామరస్యానికి పాతబస్తీ ఆదర్శం : బండా ప్రకాశ్

అంతర్జాతీయ శాంతి దినోత్సవంలో పాల్గొన్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్

అబిడ్స్, సెప్టెంబర్ 21: మతసామరస్యానికి పాతబస్తీ ఆదర్శమని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, శారద జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అమెరికా నుంచి విచ్చేసిన అమీర్ పీస్ ఫౌండేషన్ చైర్మన్ ఫారూఖ్ అలి ఖాన్ మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్‌లు పిల్లి రాంచందర్, విజమూరి వెంకటాచారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ గోగుల మంద స్వరూపరాణి, శారద విద్యాలయ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సాంబ లలిత, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. పద్మావతి, సీమ, వేణు, ఉదయ్, పాతబస్తీ టీసీసీ అధ్యక్షుడు ఎస్ రామకృష్ణ శాస్త్రి పాల్గొన్నారు.

రేపు 'సబ్బని సాహిత్య వ్యాసములు' గ్రంథావిష్కరణ

రవీంద్రభారతి,సెప్టెంబర్ 21: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీమానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి సబ్బని లక్ష్మీ నారాయణ రచించిన 'సబ్బని సాహిత్య వ్యాసములు' గ్రంథావిష్కరణ సభ ఈ నెల 23 తేదీ సాయంత్రం రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు సాహితీవేత్త రఘుశ్రీ చెప్పారు. సంకెనపల్లి నాగేంద్రశర్మ సభా అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ ప్రభుత్వ సలహాదారుడు కె.వి. రమణాచారి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. డాక్టర్ మామిడి హరికృష్ణ, ఏనుగు నరసింహారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

దత్తాత్రేయకు సన్మానం



శ్రీ సావిత్రి ఉన్నత పాఠశాల 82వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రిన్సిపాల్ సీతాలత, ఉపాధ్యాయురాలు పద్మను సన్మానించిన పూర్వ విద్యార్థినులు బెజుగాం వాణి కుమారి, అరుణ, గీత తదితరులు.

– అబిడ్స్, సెప్టెంబర్ 21

నృత్య గురువులకు సత్కారం

నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగుతున్న 49వ జాతీయ సంగీత, నృత్య పోటీలలో భాగంగా మూడవ రోజు శనివారం భారతీయ సంగీత, నృత్య రీతులు అనే అంశంపై నృత్య గురువులు పట్నం శివప్రసాద్, నాగసాయి, గంటి ఇందుమతి పాల్గొని ప్రసంగించగా వక్తలు ఆకుల రజిత్‌కుమార్, ఖజాన ఉపసంచాలకులు జి. వసుంధర, నిర్వాహకులు వేమరాజు విజయ్‌కుమార్ పాల్గొని ఘనంగా సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ

జైలు అదాలత్‌లో 67 కేసులు పరిష్కారం

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం చంచల్‌గూడ జైలులో జైలు అదాలత్ ముగిసింది. నాంపల్లి కోర్టులు, సికింద్రాబాద్, మనోరంజన్ కోర్టులకు చెందిన కేసుల్లో అధిక సమయం జైల్లో కొనసాగుతున్న నిందితులపై ఉన్న 67 కేసులను తొలగిస్తూ ఆయా కోర్టులకు చెందిన మెజిస్ట్రేట్లు ఉత్తర్వులు జారీ చేశారు. సీఎమ్ఎమ్, 1,2,3,4,6,7,8,9,14,16,17, 11, 12వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టుల్లో నమోదైన దొంగతనాలకు చెందిన కేసుల్లో నిందితులుగా ఉన్న రిమాండ్ ఖైదీలు కేసులను ఒప్పుకుంటున్నటు మెజిస్ట్రేట్లకు ప్రకటించడంతో శిక్షలను ఖరారు చేసి రిమాండ్‌లో ఉన్న రోజులను తొలగించి మిగిలిన రోజులను శిక్షలుగా అనుభవించిన తర్వాత నిందితులు నేరుగా జైలునుంచి విడుదలౌతారు. జైలులోనే అదాలత్‌ను నిర్వహించడం ఇది రెండోసారి. ఒక్కొర్కరిపై రెండు కంటె ఎక్కువ కేసులున్న నిందితులకు చెందిన కేసులను సైతం జైలు అదాలత్‌లో తొలగించడం జరిగింది. నాంపల్లి కోర్టుల డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు త్రివిక్రంరెడ్డి, డి.అనంతరఘు, జైలు సిబ్బంది మోహన్, అధికారులు పాల్గొన్నారు.

దొంగలకు జైలుశిక్ష.. జరిమానా

కాచిగూడ,సెప్టెంబర్ 21: రైల్వేస్టేషన్లను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని రైల్వే కోర్టు మెజిస్ట్రేట్ గౌస్‌పాషా 14 నెలల కఠిన కారాగారా శిక్ష, రూ.500 జరిమానా విధించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ హయన్(23) ఫలక్‌నుమా–ఉందానగర్ రైల్వేస్టేషన్‌ల మధ్యలో 2023 నవంబర్ నెలలో వ్యక్తిని అటకాయించి రూ.1500, 3 ఫోన్లను దొంగిలించాడు. అదే సంవత్సరం ఫోన్ దొంగతనం కేసులో మాచర్ల తిమ్మప్ప(23), దుప్పలపూడి సాయి(26) దొంగలకు 6 నెలల కఠిన కారాగారా శిక్షను రైల్వే కోర్టు మెజిస్ట్రేట్ విధించారు. శనివారం పీపీ సరితారాణి ముగ్గురిని రైల్వే కోర్టులో హజరుపరచగా కోర్టు శిక్ష విధించినట్లు కాచిగూడ రైల్వే కోర్టు హెడ్‌కానిస్టేబుల్ శ్రీరామ్‌రెడ్డి తెలిపారు.

తప్పడు పోస్టింగ్‌లు పెట్టినందుకు అరెస్ట్

అబిడ్స్, సెప్టెంబర్ 21: సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్‌లు చేసిన నలుగురిపై షాహినాయత్‌గంజ్ పోలీసులు కేసు నమోదు చేససి అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయమై సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్, గోషామహల్ వెంకటరెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు. ఈ నెల 19వ తేదీన మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు సందర్భంగా రెండు వర్గాలలో విద్వేశాలు రగిలేలా సామాజిక మాధ్యమాలలో పోస్ట్‌లు పెట్టడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నరేశ్‌వ్యాస్, షేక్ షౌకత్ అహ్మద్, మహేశ్‌కుమార్ ఉపాధ్యాయ్, సందీప్ బొహ్రాలను అదుపులోకి తీసుకుని వారి నుంచి రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

ప్రజలు పుకార్లను నమ్మవద్దు : వెస్ట్ జోన్ డీసీపీ

అబిడ్స్, సెప్టెంబర్ 21: ప్రజలు పుకార్లను నమ్మవద్దని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ కోరారు. ఇటీవల ఓ వర్గం వారు నిర్వహించిన ఊరేగింపు సందర్భంగా విధులకు హాజరయ్యేందుకు పోనివ్వాలని కోరినందుకు చితకబాదిన కేసులో పలువురినీ షాహినాయత్ గంజ్ పోలీసులు అరెస్ట్ చేయగా మిగిలిన వారు పరారీలో ఉన్నారు. ఈ మేరకు డీసీపీ చంద్రమోహన్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 19వ తేదీన జుమ్మెరాత్ బజార్ ప్రాంతం మీదుగా ఓ వర్గానికి చెందిన ఊరేగింపు వెళ్తుండగా ప్రింట్రింగ్ ప్రెస్‌లోని ఉద్యోగానికి హాజరయ్యేందుకు దేవి నగర్ ప్రాంతానికి చెందిన సూరజ్‌సింగ్ ర్యాలీలో ఉన్న ఓ బాలుని వాహనాన్ని పక్కకు తీసుకోవాలని కోరగా అతనితో పాటు అందరు చితక బాదిన విషయం విదితమే. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న మంగళ్‌హాట్ పోలీసులు దర్యాప్తు వేగిరం చేసి పలువురిని గుర్తించి అరెస్ట్ చేయగా మిగిలిన వారి కోసం గాలింపు చేపడుతున్నారు. గోషామహల్ ఏసీపీ కె. వెంకటరెడ్డి నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ ఎం. మహేశ్ దర్యాప్తు చేస్తున్నారు.

ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేయాలని మంత్రికి వినతి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న గుర్రం శంకర్, నర్మెట్ మల్లేశ్ తదితరులు

చిక్కడపల్లి,సెప్టెంబర్ 21 : గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్సార్టీ, టీఆర్‌టీ క్వార్టర్స్ కాళీ స్థలాలను జీవో నంబర్–59 ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని స్థానికులు శనివారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్రం శంకర్, కెనడీ రాజు స్థానిక క్వార్టర్స్ వాసి నర్మెట్ట మల్లేశ్‌లు మాట్లాడుతూ.. ఎస్సార్టీ, టీఆర్‌టీ క్వార్టర్స్‌లోని వెనుకాల ఉన్న కాళీ స్థలాలను రెగ్యురైజేషన్ చేయాలని మంత్రిని కోరడంతో ఆయన సానుకూలంగా స్పదించారని వివరించారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దిలీప్‌కుమార్‌రెడ్డి

అబిడ్స్, సెప్టెంబర్ 21: గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పాఠశాలల, కళాశాలల టైం టేబుల్స్ మార్పు, పదోన్నతులు, 010 పద్దు ద్వారా జీతం, రెండవ శనివారం సెలవు, సీసీఎల్ మంజూరు తదితరల విషయాలను పరిష్కరించాలని పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారమయ్యేలా చూస్తామని హామీనిచ్చారని అన్నారు. పీఆర్‌జీటీఏ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఐ నిర్మలానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.విద్యాసాగర్, బీసీ సొసైటీ విభాగం అధ్యక్షుడు గుర్రం రమేశ్, పానుగంటి విజయ్‌కుమార్, చెల్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈఎల్ఐతో యువ ఉద్యోగులకు లబ్ధి : కేంద్ర మంత్రి



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ

కాచిగూడ,సెప్టెంబర్ 21: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తీసుకువచ్చిన ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ యువ ఉద్యోగుల భవిష్యత్‌కు బంగారు బాట వేయనుందని కేంద్ర కార్మిక మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు. శనివారం బర్కత్‌పురలోని ఈపీఎఫ్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ పనితీరుపై కేంద్రమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈపీఎఫ్ సభ్యుల సేవలు, ప్రాంతీయ కార్యాలయాల సమష్టి కృషిని ఆయన అభినందించారు. దేశ వ్యాప్తంగా ఏడున్నర కోట్ల మంది ఈపీఎఫ్ లబ్ధిదారులు ఉన్నారని, 77 లక్షల మంది పెన్షన్‌దారులు ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. ఈపీఎఫ్ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన న్నారు.

గోడలను కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 21 : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామం రామ రాజు నగర్‌లో 30 ఏండ్ల క్రితం సర్వేనంబర్ 55, 56, 82, 85లో కొనుగోలు చేసిన వంద గజాల ప్లాట్‌లో నిర్మించుకున్న గోడలను ఇటీవల కూలగొట్టిన స్థానిక ఈవో, డీపీఓలపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు సాజిద్‌బిన్ ముబారక్ జిల్లా కలెక్టర్, ఎస్‌పీలను కోరారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. వంద గజాల ప్లాట్‌లో తన తమ్ముడికి 50 గజాలు పోను తనకు వచ్చిన స్థలంలో ఇంటి గోడలు నిర్మించుకున్నానని ఈ ఏడాది ఆగస్టు 25తేదీన ప్లాట్ గోడలను స్థానిక ఈవో కూలగొట్టారని అన్నారు. పటాన్‌చెరు పరిధిలో బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సభ్యత్వ నమోదు

అబిడ్స్, సెప్టెంబర్ 21 : గోషామహల్ నియోజకవర్గం జాంబాగ్ డివిజన్ పరిధిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఇంటింటికీ తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. జాతీయ బీజేపీ నాయకులు చంద్రశేఖర్, జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్, బాలరాజ్, రాజ్‌కుమార్, వనమాల గోపాల్, అమర్‌సింగ్, బి. సుధీర్, మయూర్, అనిల్, రామకృష్ణ, సాయికిరణ్, ప్రమోద్, నందుకుమార్, భారత్, అజ్జులతో కలిసి పార్టీ సభ్యత్వాన్ని ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌లు మాట్లాడుతూ.. బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి స్పందన వస్తోందన్నారు. సభ్యత్వాన్ని స్వీకరించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు.

లక్ష్మీనరసింహస్వామినగర్ గణేశ్ ఉత్సవ కమిటీకి గ్రాండ్ గణేశ్ అవార్డు

లయన్స్ క్లబ్ ప్రతి సంవత్సరం అందించే గ్రాండ్ గణేశ్ అవార్డుల్లో భాగంగా మణికొండ మున్సిపాలిటీకి చెందిన పుప్పాలగూడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ అవార్డును గెలుచుకుంది.లక్టీకాపూల్ ప్యాఫ్సిలో నిర్వహించిన కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా కమిటీ సభ్యులు అవార్డును అందుకున్నారు.

– మెహిదీపట్నం సెప్టెంబర్ 21

స్టడీ టూర్‌కు అంబర్‌పేట కార్పొరేటర్లు

అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు జీహెచ్‌ఎంసీ ద్వారా శనివారం స్టడీ టూర్‌కు వెళ్లారు. అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్‌యాదవ్ గౌహతి, అస్సాం, మేఘాలయకు స్టడీ టూర్‌కు వెళ్లారు. – అంబర్‌పేట

విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. టోలిచౌకిలో ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ డీఈ శ్యాంసుందర్‌రెడ్డి, ఏడీ సాయిమోహన్‌లతో కలిసి ఎమ్మెల్యే పర్యటించి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే వేసవికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్వరలో ఏర్పాటు చేయనున్న సబ్‌స్టేషన్ కోసం చర్చించారు.

– మెహిదీపట్నం, సెప్టెంబర్ 21

పైప్‌లైన్ నిర్మాణ పనుల పరిశీలన

మెహిదీపట్నం, సెప్టెంబర్ 21 : కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్‌లోని టోలిచౌకి చౌరస్తాలో నిర్మిస్తున్న ఎస్‌పి2 పైప్‌లైన్ నిర్మాణ పనులను శనివారం నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ సహకారంతో నానల్‌నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులను చేస్తున్నామని పేర్కొన్నారు. పనులలో నాణ్యత పాటించేలా అధికారులు చూడాలని ఆయన సూచించారు.